**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

**RAJADHANI VARTALU**



For advertisements Call @ 9985253306 9440662699



అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 127, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 సోమవారం, 23-10-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# గ్రామ స్వరాజ్య దిశగా...

- **గ్రామ స్వరాజ్య దిశగా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై దిశా నిర్దేశం చేసిన కేంద్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్**

తిరుపతి: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్ని రాష్ట్రాలు వాటిని ప్రజలకు చేర్చుటలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తున్నాయని, తిరుపతి పర్యటన సందర్భంగా తన శాఖకు చెందిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న పలు అంశాలపై రాష్ట్ర స్థాయి అధికారులతో, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులతో కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

శనివారం సాయంత్రం కేంద్ర మంత్రి గారు ఎంపీ గురుమూర్తి మెంబర్ రాయుడు పాల్గొనగా రాష్ట్ర అధికారులతో సంబంధిత శాఖ అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో సర్వే మరియు లాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, కమిషనర్ పంచాయతీరాజ్ సూర్య కుమారి స్పెషల్ కమిషనర్ పంచాయతీ సిరి డైరెక్టర్ నరేగా చిన్న తాతయ్య డైరెక్టర్, జెసి డికే బాలాజీ, వాటర్ షెడ్స్ వెంకటరెడ్డి ఈఎన్సి పంచాయతీరాజ్ బాలు నాయక్ తదితర రాష్ట్ర అధికారులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వామిత్వా కింద రాష్ట్రంలో గ్రామకంటాలు, వ్యవసాయ భూములు రీ సర్వే సమాంతరంగా చేపడుతున్నామని, 17000 గ్రామాల్లో రీసర్వే చేపట్టడం జరిగిందనీ, సుమారు 13 వేల గ్రామాల్లో ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి డ్రోన్ ఫ్లై, ఇమేజింగ్ వంటివి పూర్తి అవుతాయని, 4 వేల దాకా గ్రామాల్లో పూర్తి స్థాయిలో రీ సర్వే జరిగి హక్కు పత్రాలు అందచేసామని వాటిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు లింక్ చేయడం జరిగిందనీ సర్వే మరియు లాండ్ రికార్డ్స్ కమిషనర్ గారు మంత్రికి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్వామిత్వా ముఖ్య ఉద్దేశ్యం తగాదాలు లేని ఖచ్చితత్వం గల యూనిక్ ఐ.డి నంబర్ తో ఎల్ పీ నంబర్ తో భూ ఆధార్ ద్వారా సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయాలకు, బ్యాంకు, కోర్టు కు అనుసంధానం చేయనున్నామని, ప్రతి కమతానికి విశిష్ట సంఖ్య ఏర్పాటుతో ప్రపంచంలో ఎక్కడ నుండి అయిన తమ భూమి వివరాలను ప్రజలు పరిశీలించుకునే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వాటర్ షెడ్ పథకం కింద 370 ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందనీ, ఫేజ్ 1 కింద 13.62 లక్షల హెక్టార్ల లక్ష్యం నిర్దేశించుకునీ, పనులు పురోగతిలో ఉన్నాయని, వాటర్ టేబుల్ 1.5 మీ. ల నుండి 4.40 మీ. గణనీయంగా పెరిగిందనీ అధికారులు వివరించారు. వర్షపాతం తక్కువ గల ప్రాంతాలకు ఈ కార్యక్రమం ఒక వరమని మంత్రి అన్నారు. వర్షాభావ ప్రాంతాల్లో క్యాక్టస్, వంటి వాటిని పెంచేలా చర్యలు తీసుకోవాలని తద్వారా మీథేన్ ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. సోదాహరణంగా భోపాల్ లో బయోగ్యాస్ ఉత్పత్తి, కంప్రెస్డ్ సి ఎన్ జి తయారీ జరిగిందనీ మంత్రి వివరించారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని వాటికి కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేటి కాలంలో కార్బన్ ఉద్గారాల నుండి ప్రకృతి లో విపత్కర మార్పులు జరుగుతున్నాయని, వాటిని తగ్గించాలంటే క్యాక్టస్ (బ్రహ్మ జముడు) లాంటి వాటిని పెంచడం వలన బయో గ్యాస్ ఉత్పత్తి, వాడకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. గృహ నిర్మాణ శాఖ



కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు వచ్చే సంవత్సరం మార్చి 2024 నాటికి పూర్తి కావాలని సూచించారు. పంచాయితీ రాజ్ కింద ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 1140 %ఎఎ% లక్ష్యానికి గాను వచ్చే సంవత్సరం మార్చి 2024 నాటికి పూర్తి చేస్తామని ఈఎన్సి తెలిపగా నాణ్యతగా పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆధార్ సీడింగ్ 99 శాతం పైగా పూర్తి అయిందని అధికారులు తెలిపారు. అమృత్ సరోవర్ రాష్ట్ర లక్ష్యం 1950 కి గాను లక్ష్యానికి మించి 2960 పూర్తి చేశామని తెలిపారు. నరెగా సపోర్ట్ కింద మార్కెట్ డిమాండ్ ఉన్న పండ్ల మొక్కలను కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాటిని ఒక్కోక్క క్లస్టర్ ఆఫ్ విలేజెస్ గా పెంచాలని, పొదుపు సంఘాలను భాగస్వామ్యులు చేసి మంచి ఆదాయం వచ్చేలా చేయాలని సూచించగా అధికారులు అలాగే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి ఒక బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుతో, బయో ఫర్టిలైజర్ కూడా తయారు అవుతుందని, ప్రతి పేద కుటుంబానికి ఆవులు గేదెలు ప్రభుత్వ పథకం కింద ఇవ్వగలిగితే వాటికి ఐవిఎఫ్ ద్వారా వాటి సంతానోత్పత్తి, ఆ పశు సంపద నుండి పాలు, ఫెర్టిలైజర్, బయో గ్యాస్ ఏర్పాటు తదితర సపోర్ట్ తో వారికి సంవత్సరానికి 1.5 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా ఆదాయం అందించవచ్చు అని అన్నారు. అధికారులు వివరిస్తూ పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమ పథకాలను అనుసంధానం చేసినమలు చేస్తున్నామని తెలిపారు. నరెగా కింద నాణ్యమైన మొక్కలు నాటడం, పరిరక్షించడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గి వాతావరణంలో విపరీత మార్పుల ద్వారా వర్షాలు సకాలంలో పడని పరిస్థితుల నుండి బయట పడవచ్చు అని మంత్రి అన్నారు. నరెగా కింద లేబర్ కి పని దినాలు మెరుగ్గా ఇవ్వగలిగామని, అమృత్ సరోవర్ కింద చెరువుల కరకట్టలను పటిష్ట పరిచామని అధికారులు వివరించారు. నరెగ నిధులు వాటికి ఉద్దేశించబడిన లక్ష్యం కొరకు వాడాలని మంత్రి సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సామాజిక భద్రత కింద వివిధ రకాల పెన్షన్లు డిబిటి ద్వారానే అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించగా అధికారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు డిబిటి పద్ధతి ద్వారా చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 7 లక్షల ఎస్ హెచ్ జి లు అందరూ ఆయుష్మాన్ భారత్ కింద కవర్ అయ్యారని తెలిసి మంత్రి సంతోషించారు. ప్రధాన మంత్రి మోడీ గారి ప్రభుత్వం కన్నా ముందు బ్యాంక్ లింకేజి తక్కువగా, ఎన్పిఏ ఎక్కువగా ఉండేదని నేడు బ్యాంక్ లింకెజి లక్షల కోట్ల రూపాయలు ఇప్పటికే అందించామని, ఎన్పిఏ 1.7 శాతానికి తగ్గిపోయింది అని తెలిపారు. ప్రతి కుటుంబానికి నెలకు 10 వేలకు తక్కువ కాకుండా ఉండేలా నరెగ, ఎన్ ఆర్ ఎల్ ఎం కలిపి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పొదుపు సంఘాలకు సక్రమంగా తిరిగి కట్టిన వారికి సిబిల్ స్కోర్ తెలిసేలా వారికి తిరిగి ఇచ్చే రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అందించాలని సూచించగా మన రాష్ట్రంలో అదే విధంగా అమలు చేస్తున్నామని అధికారులు వివరించారు. అనంతరం కేంద్ర మంత్రిని ఎంపీ, రాష్ట్ర అధికారులు సన్మానించారు.


Ayurvedic Consultation Dr. Viswanath

9393990138







## A Ground Invasion of Gaza Is a Disaster Foretold- by Gideon Levvy

Israel is about to launch a catastrophic ground invasion of the Gaza Strip – or will have already launched it by the time this column appears. The invasion is liable to end in a fiasco the likes of which Israel and Gaza have never experienced. It could make the pictures coming from Gaza over the past several days look like a promo. We may be looking at mass slaughter.

Large numbers of Israeli soldiers would be killed pointlessly. Residents of Gaza would face a second Nakba, the first signs of which are already apparent on the ground. No one would emerge from these horrors for the better.

From hour to hour, the pictures from Gaza are becoming more and more terrifying. Israeli media outlets, which have been enlisted in the fight, are betraying their role and preventing their audience from seeing the scenes. They're making do with endless boring talk by generals.

But the fact that Israel isn't showing what's happening in Gaza doesn't mean that the catastrophe isn't unfolding there. On Saturday, more than a million people, half of whom are children, were fleeing for their lives or were remaining in their wrecked homes in a suicidal act.

The elderly, women, children, the disabled, the ill have been fleeing toward the south, on foot, on the hoods of cars, on donkeys or on motorcycles with just a meager number of their possessions. People are heading toward their destruction, and they know it.

There's no one in the huge procession heading south who believes that they will have a house to return to. There's no one who isn't reminded of the scenes of the Nakba that the previous generation of their families went through 75 years ago. Gaza on Saturday resembled Nagorno-Karabakh.

Where will the Gaza Palestinians go? Where will they hide? Where will they find refuge? In the sea, perhaps. There's no electricity, no water, no medicine and no Internet.

This expulsion is mass collective punishment that provides an omen of what is to come. Israel is saying that the northern Gaza Strip has to be cleared of Hamas, and then it will move further south. Two million people, or those of them who are left alive, will then be ordered to flee back to the north to cleanse the south.

The mission will be accomplished. The Israel Defense Forces will make note of the masses of fatalities that it caused and claim that most of them were from Hamas. Every teenager will be called a Hamas member. More than 600 Palestinian children have already been killed, as of Saturday afternoon, prior to any ground invasion. They weren't Hamas.

Israel will be victorious. Gaza will be leveled. Hamas' network of underground tunnels will be cleared. The human animals will be assassinated. The stench of death that will rise from the Strip will mingle with the scenes of those dying of hunger and those near death in the overwhelmed hospitals.

And the world will continue to support Israel. Israel was barbarically attacked and had no alternative. The Israeli hostages might pay the price with their lives.

And morning will dawn on a Gaza in ruins. And then what? Who will assume the reins of government there? Representatives of the Jewish Agency? Gaza's collaborators? And what will Israel gain from that? And that's without mentioning a multi-front war that could also erupt and entirely change the game.

Israel is embarking on a military operation that is dangerous and without a prospect of gain. It can ask its ally in Washington what America's senseless wars waged for regime change around the world produced. About how many people were needlessly killed and who took power through the American sword. But we don't need America or even to think about the Palestinians' catastrophe to understand that we are at the threshold of a historic disaster for Israel as well.

If this mission is in fact carried out, and Israel turns the Gaza Strip upside-down on its rulers and inhabitants, it will be etched for generations into the consciousness of the Arab world, the Muslim world, and the Third World. A second Nakba would prevent hundreds of millions of people around the world from accepting Israel. There could be some Arab regimes that at first would exercise restraint, but public opinion in their countries would not permit that restraint to continue.

The price would be paid by Israel, and it will be steeper than Israel currently thinks. Israel is about to embark on a catastrophic war – or it might have already done so.

- Courtesy from haaretz.com

- ♦ హమాస్ దుందుడుకు దాడి
- ♦ పాలస్తీనా ప్రజలకు కడగండ్లు
- ♦ కనీస సౌకర్యాలు కరవు
- ♦ అగ్రదేశాల ఆజ్యం

# హమాస్ దుందుడుకు దాడి
# పాలస్తీనా ప్రజలకు కడగండ్లు












అంతంత మాత్రంగా జీవిస్తున్న పాలస్తీనా ప్రజలను నిప్పుల కొలిమిలోకి తోసింది హమాస్ చేసిన పనికిమాలిన పని. అక్టోబర్ 7న పాలస్తీన మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్ పై దాడులు చెయ్యడంతో పాలస్తీనా ప్రజలు బ్రతికుండగానే నరకాన్ని అనుభవిస్తున్నారు. పాలస్తీనీయులు నివసిస్తున్న అతికొద్ది భూ భాగమైన గాజాలోని హమాస్ తీవ్రవాదులను ఏరిపారేస్తామని ఇజ్రాయిల్ భీకర దాడులు జరుపుతోంది. ఇప్పటికే ఇజ్రాయిల్ దాడుల్లో గాయపడి దివ్యాంగులుగా మారిన పాలస్తీనా ప్రజలు అక్కడినుంచి ఎక్కడికి వెళ్లాల్లో తెలియక వేధన అనుభవిస్తున్నారు. శత్రుదేశం ఏం చేస్తుందనే అంచనాలేకుండా హమాస్ దుందుడుకు దాడి చేయడం అమాయక పౌరుల ప్రాణాలమీదకు తెచ్చింది. దీంతో మధ్య ఆసియా నిప్పుల కుంపటిపై జీవించాల్సి వస్తోంది. ఈ రెండు పక్షాల మధ్య ఘర్షణలు మరొకసారి తారస్థాయికి చేరాయి. ఇది మూడవ ప్రపంచ యుద్ధంగా మారుతుందేమో అని మిగతా దేశాలు ఆందోళన చెందుతున్నాయి.

ప్రపంచ దేశాల కళ్లన్నీ నిన్నటి వరకు రష్యా – ఉక్రెయిన్ మీద ఉంటే, ప్రస్తుతం పాలస్తీన – ఇజ్రాయిల్ పైనే ఉన్నాయి. అత్యంత దారుణంగా ఉన్న నేటి పరిస్థితులను రెండు దేశాలు ఎలా అధిగమిస్తాయన్నది ఎవ్వరికీ అంతుబట్టడం లేదు. ఒట్టోమెన్ సామ్రాజ్యంలో (పూర్వ టర్కీ పాలనలో) పాలస్తీనా శాంతియుతంగానే ఉండేది. మొదటి ప్రపంచ యుద్ధంలో టర్కీ ఓడిపోవడంతో పాలస్తీన బ్రిటీష్ సామ్రాజ్య వాదుల చేతుల్లోకి వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం పాలస్తీనా పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి జారినట్లయ్యింది. అందుకు కారణం యూదులు.

పాలస్తీనా యూదులు, ముస్లింలు, క్రీస్టియన్లు, ఆర్మోనియులకు పుట్టినిల్లు. అనేక యుద్ధాలు, ఘర్షణలతో యూదులు పాలస్తీనాను వదిలి ప్రపంచంలోని అనేక దేశాల్లో తలదాచుకున్నారు. అయితే అక్కడ వారు అనేక పాట్లు పడ్డారు. బానిసలుగా బ్రతికారు. జర్మనీ నియంత హిట్లర్ చేతిలో వారిపై జరిగిన దాష్టికాలు, దుర్మార్గాలు అన్నీ ఇన్ని కావు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జాతుల సమస్యతో యూదులకు ఒక




## తరిగిపోయిన పాలస్తీనా భూభాగం

దేశం కావాల్సి వచ్చింది. ఇదే సమయంలో అరబ్బుదేశాల సమాఖ్యకు తెలియకుండా బ్రిటీన్ సైక్స్ పీకోట్ ఒప్పందం చేసుకుంది. దీంతో పాలస్తీనాలో ఇజ్రాయిల్ దేశానికి అంకురార్పణ జరిగింది. అప్పటికే కొంతమంది యూదులు పాలస్తీనాకు తిరిగి వచ్చి అక్కడ భూములు కొన్నారు. యూదులు డామినేట్ గా ఉండటంతో వారిని తట్టుకునేందుక పాలస్తీనా జాతీయ సంఘం ఏర్పడింది. రెండు జాతుల మధ్య సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది.

ఐక్యరాజ్య సమితి 1945లో పాలస్తీనాలో ఇజ్రాయిల్ ఏర్పాటును సమర్థించింది. వాస్తవానికి ఇజ్రాయిల్ దేశం కాదు. యాకోబును యె(హోా) వా దేవుడు ఆశీర్వదించి పెట్టిన పేరు గా బైబిల్, ఖుర్ ఆన్ లు చెబుతున్నాయి. పాలస్తీనాలోని 55 శాతం భూమిని యూదులకు 45 శాతం భూమిని పాలస్తీనా ప్రజలకు బ్రిటన్ పంచింది. నిజానికి పాలస్తీనా జనాభా ఎక్కువ . దీంతో 'వార్ ఆఫ్ ఇండిపెండెన్స్' పేరుతో అరబ్బు దేశాలు ఇజ్రాయిల్ పై దాడి చేశాయి. అయితే ఈ యుద్ధంలో అవి ఓడిపోయాయి. ఇందుకు కారణం ఇజ్రాయిల్ కు అమెరికా సహాయం చేయడమే. గాజా – వెస్ట్ బ్యాంకు నుంచి ఇజ్రాయిల్ ముస్లింలను తరిమివేసింది. మరికొంత మందిని బంధించింది. ఇంకొందరు జోర్డాన్, సిరియాకు వలసలు వెళ్లారు. మరో 15 లక్షల మంది పాలస్తీనాలోని వేర్వేరు ప్రాంతాలకు వలస వెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ పాలస్తీనాపై అప్రకటిత యుద్ధం చేస్తోంది.

### ఓపెన్ జైలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్ జైలు పాలస్తీనాలో ఉంది. అక్కడి పాలస్తీనా ప్రజలు ఒక చోట నుంచి మరో చోటికి వెళ్లే అవకాశం లేదు. వారి ఇంట్లో మహా అయితే వారి వీధిలో మాత్రమే ఉండాలి. మిగతా వీధుల్లో ఇజ్రాయిల్ కు సంబంధించిన సెటిలర్ల ఇళ్లు ఉండటంతో ఆయా వీధుల్లో తిరిగి సౌకర్యం పాలస్తీనా ప్రజలకు లేదు. దీంతో అనేక మంది ఒకే ఊరిలో ఉన్న తమ తల్లిదండ్రులు, బంధుమిత్రులను కలిసే వీలు లేకుండా పోయింది.

### ఇజ్రాయిల్ పై అమెరికా ప్రేమ

ఇజ్రాయిల్ పై అమెరికా అతి ప్రేమను కురిపించడానికి కారణం యూదులు 3 శాతం కంటే తక్కువ ఉన్నప్పటికీ అమెరికాలో 24 శాతం సంపదను అందించడమే. ఒక్కమాటలో చెప్పాలంటే అమెరికాలో 50 రాష్ట్రాలు ఉంటే ఇజ్రాయిల్ ను 51 వ రాష్ట్రంగా అమెరిక ప్రేమిస్తోందని లెఫ్టిస్టులు మండిపడుతున్నారు. చమురు నిల్వలు అధికంగా ఉన్న గల్ఫ్ లోని 13 దేశాలపై పెత్తనం సాగించడానికి అమెరికాకు అక్కడ ఆశ్రయం ఇచ్చే దేశం ఉ ఒడాలి. అందుకే అమెరికా ఇజ్రాయిల్ కు ప్రతి ఏడాది 300 కోట్ల డాలర్లను ఆర్థిక సాయంగా అందిస్తుంది. అలాగే అనేక కాంట్రాక్టులను కూడా కట్టబెడుతుంది. అమెరికా తన సాంకేతికలను అందించడం ద్వారా ఇజ్రాయిల్ వ్యవసాయం, పరిశ్రమలు, సైనికరంగాల్లో శరవేగంగా అభివద్ది చెందుతోంది.

ఇక పాలస్తీనా విషయానికి వస్తే అక్కడ కరెంటు లేదు. దీంతో పరిశ్రమలు లేవు. ప్రాజెక్టులూ లేవు. కుటీరపరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఉన్ రావ (యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ వర్క్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీన) సంస్థకు మన దేశంలో పాటు, ప్రపంచ దేశాలు సహాయం చేస్తాయి. దీంతో ఐదున్నర లక్షల మంది పాలస్తీనా పిల్లలకు చదువు, పౌరులకు వైద్యసాయం అందుతుంది. అయితే ట్రంప్ ప్రభుత్వం ఏటా ఇచ్చే 270 మిలియన్ డాలర్ల సహాయాన్ని పాలస్తీనాకు నిలిపివేసింది. దీంతో అమెరికా మానవ హక్కుల ఉల్లంఘన జరుపుతోందని మిగతా దేశాలు ఆక్రోశిస్తున్నాయి.

### ఐక్యరాజ్య సమితి 1947లో చేసిన నిబంధన

మేరకు జెరుసలేం లేదా బెత్లెహేం లకు స్వయంప్రతిపత్తి నగరాలుగా గుర్తించగా, ఆ నిబంధనను అతిక్రమిస్తూ ట్రంప్ హయాంలో ఇజ్రయిల్ రాజధాని టెల్ అవీవ్ ను కాకుండా జెరుసలేం కు మార్చి తన రాయబార కార్యాలయాన్ని అక్కడికి మార్చింది అమెరిక. ఈ నిర్ణయాన్ని ప్రపంచ దేశాలన్ని గర్హించాయి. ఒక్క లాటిన్ అమెరికా దేశాలు మాత్రమే అమెరికాకు మద్దతు పలికాయి.

### భారత్ గుర్తింపు

1990 వరకు దౌత్యపరంగా ఇజ్రాయిల్ ను భారత్ గుర్తించలేదు. వాజ్ పాయ్, పీవీ నర్సింగరావు లు ప్రధానిగా ఉండగా మాత్రమే సంబంధాలు ఏర్పరచుకున్నారు. 1993లో మా రెండు దేశాలను గుర్తించాలన్న ఇజ్రాయిల్ ప్రపంచ దేశాలతో చేసుకున్న ఓస్లో ఒప్పందం ప్రకారం ఆదేశంలో భారత్ దౌత్య సంబంధాలను ప్రారంభించింది. అయితే ఓస్లో ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఎన్నడూ అమలు చేయలేదు.

ఆధునిక చరిత్రలో పాలస్తీనా నుంచే శరణార్థుల సమస్య ఉత్పన్నం అయ్యింది. ఇప్పటివరకు రిజిస్టర్ చేయించుకున్న 60 లక్షల మంది పాలస్తీనా కాందిశీకులు ఉండగా, అంతకంటే ఎక్కువమంది రిజిస్టర్ కాని వారున్నారని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. ఇజ్రాయిల్ – అమెరికా ఘాతుకాలకు 2 కోట్ల జనాభా ఉన్న సిరియాలో కోటిమంది శరణార్థులుగా మారారు.

### ఆజ్యం పోస్తున్న అగ్రదేశాలు

హమాస్ దాడులు జరపడం అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ పాలస్తీనాపై విరుచుకుపడి గాజాను నేలమట్టం చేస్తోంది. ఇది చాలదన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ యుద్ధ ప్రాతిపదికన ఇజ్రాయిల్ రావడం దానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం, ఆతర్వాతి రోజు బ్రిటన్ అధ్యక్షుడు రిషి సునాక్ ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహును కలసి తన తోడ్పాటును అందిస్తామని చెప్పడం వారి యుద్ధకాంక్షను, అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారాన్ని తెలియచేస్తోంది. మనం కాస్త వెనక్కి వెళ్లి చూసుకుంటే ఉక్రెయిన్– రష్యా యుద్ధంలో కూడా వారిద్దరూ ఇలాగే వ్యవహరించి 76 గంటల్లో ముగించాల్సిన యుద్ధాన్ని ఏళ్లపాటు కొనసాగించి ఇరు వర్గాలకు అపార నష్టాన్ని కలిగించారు. అందమైన ఉ క్రెయిన్ ను శ్మశానంగా మార్చిన విషయం తెలిసిందే.

దీనిని గమనించి పాలస్తీన – ఇజ్రాయిల్ ల ప్రజాప్రతినిధులు రెచ్చిపోకుండా సమస్యను సామరస్యంగా చర్చించుకొని పరిష్కరించు కోవాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి.

## సహాయార్థులను ఆదుకున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి

- ● ఎమ్మిగనూరు పర్యటనలో కలిసిన 12 మంది బాధితులకు ఆర్థిక సహాయం
- ● శుక్రవారం 6 మందికి, శనివారం 6మందికి ఆర్థిక సహాయం
- ● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన చేతుల మీదుగా చెక్కులు అందచేత
- ● ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

కర్నూలు, అక్టోబర్ 21: సమస్యలతో తల్లడిల్లుతున్న నిరుపేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి అభయ హస్తం అందించారు. సహాయార్థులకు సాయం చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి నిరూపిస్తూ పేదల సమస్యల పరిష్కారానికి ఆర్థిక సహాయం ద్వారా ఊరట కలిగించారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు పర్యటనలో హెలిప్యాడ్ వద్ద పలువురు తమ కష్టాలను చెప్పుకుని, ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రికి వినతులు అందించారు. వెంటనే ఆర్థిక సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం కలెక్టర్ శుక్రవారం తన కార్యాలయంలో 6 మంది బాధితులకు చెక్కులను అందజేశారు. మరో 6 మందికి శనివారం కలెక్టర్ చెక్కులు అంద చేశారు.. ఐదుగురికి రూ.లక్ష, ఒకరికి రూ.యాభై వేలు చొప్పున సాయం అందించడం జరిగింది. ఆర్థిక సహాయంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తదుపరి వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నమని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు.

వినతి పత్రాల వివరాలిలా..

నంద్యాల జిల్లా, గడివేముల మండలం, కొర్రపోలూరు గ్రామ నివాసి జి.హెచ్. మద్దిలేటి 2008లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో సంభవించిన ఫ్రాక్చర్, తదనంతరం బోన్ క్యాన్సర్ గా మారడంతో 'ఆరోగ్య శ్రీ' పథకం ద్వారా ఆపరేషన్ చేయించుకున్నారు. ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. కలెక్టర్ వీరికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

కర్నూలు జిల్లా, ఆదోని మండలం, కల్లుబావి గ్రామ నివాసి, పి.ఎస్. ఓబులేష్, కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన కుడి కాలి ఆపరేషన్ కై రూ. ఐదు లక్షలు ఖర్చు అయ్యి, ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. సహాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి అర్జీ సమర్పించారు. కలెక్టర్ వీరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.

కర్నూలు జిల్లా, బళ్లారి చౌరస్తా సమీపంలోని గురుబ్రహ్మ నగర్ కు చెందిన లక్ష్మిదేవి (65) తన భర్త, పెద్దకుమారుడు మరణించారని, ఉన్న చిన్న కుమారుడు యం. యుగంధర్ అంగవైకల్యంతో బాధపడుతున్నాడని, తాను వయోభారం వల్ల ఏ పని చెయ్యలేని స్థితిలో ఉన్నానని, కావున ఆర్థిక సహాయం చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. వీరికి ఆసరా, భరోసా కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆదేశానుసారం కలెక్టర్ వీరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.

నందవరం మండలానికి చెందిన ఎస్.సియోని, గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాను, తన తండ్రి ఇద్దరూ గాయపడినందువల్ల ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉన్నట్టు వైద్యులు తెలిపారన్నారు. ఆపరేషన్ కై ఆర్థిక సహాయం చెయ్యాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. కలెక్టర్ వీరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.

కోడుమూరు మండల కేంద్రం నివాసి భాగ్యమ్మ భర్త మోహన్ అనారోగ్యంతో మరణించారు. భాగ్యమ్మ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. తనకు విడో పింఛన్ ఇప్పించాలని, ఆర్థిక సహాయం కావాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు అర్జీ సమర్పించడం జరిగింది. కలెక్టర్ వీరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.

ఆదోని మండలం, కల్లుబావి గ్రామానికి చెందిన పి.ఎస్.శాంతి ఒక చెయ్యి కోల్పోయి వికలాంగురాలిగా ఉన్నానని, తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఎం.బి.ఎ విద్యార్హత ఉన్న తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి దరఖాస్తు సమర్పించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం, తక్షణ సహాయం క్రింద రూ. లక్ష రూపాయల చెక్కును డి.ఆర్.ఓ అందజేశారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చేసిన సహాయానికి మనసారా ధన్యవాదాలు తెలిపారు. తమ బాధలు విని వెంటనే స్పందించి తమకు సాయం చేసిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కులు అందించిన జిల్లా కలెక్టర్ కు కూడా లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డి.ఆర్.ఓ మధుసూదన రావు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ బస్సు యాత్ర జయప్రదానికై బలహీన వర్గాల నేతలందరూ సమాయత్తం

అణచివేత,పీడన, దోపిడీలను ప్రతిఘటించేందుకు, పేదల శ్రామిక వర్గ, నిమ్నకుల దృక్పథాలను మమేకం చేస్తూ, తన నూతన కుల–వర్గ తాత్విక దృక్పథాన్ని ప్రకటించి, నా ఎస్సీలు, నా ఎస్టీలు,నా బీసీలు, నా మైనారిటీలు, నా అగ్రకుల పేదలంటూ, సమాజంలో ఒక నూతన విప్లవానికి నాంది పలికేలా, ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు, ఈనెల 25 నుండి రెండు నెలలపాటుజరిగే సామాజిక న్యాయ బస్సు యాత్ర జయప్రదానికై బలహీన వర్గాల నేతలందరూ సమాయత్తమవుతున్నామని, ప్రముఖ బీసీ నేత, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. మునుపెన్నడూ ఏ ప్రభుత్వాలు పేదలు,బడుగుల అభ్యున్నతికై ఇంతగా మనసు పెట్టలేదని, అన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో కొంత మేలు జరిగేలా, డిబిటి విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో నేరుగారూ 2.36 లక్షల కోట్లు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నాన్ డి బి టి విధానములో మరో రూ 2.14 లక్షల కోట్లు కలిపి రూ 4.50 లక్షల కోట్లు, 52 నెలల జగనన్న పాలనలో ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు, ఆయా కులాల ఆర్థిక అభివృద్ధికై ఏర్పరిచిన ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా వివిధ సామాజిక తరగతుల సాధికారితకు జగన్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఆ పార్టీ నైతిక బలం హీన దశలో ఉందని, సానుభూతి కోసం నాటకాలు ఆడే దుస్థితిలో దాని నాయకత్వం ఉందన్నారు. రాష్ట్ర ఖజానాకు కన్నం వేసి, ప్రజల్ని పీల్చి పిప్పి చేసేలా పీడించుకు తిన్న టిడిపి పెత్తందారులు, వారి తాబేదారులు– వైసీపీ ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, కోర్టులు తమను వేధిస్తున్నాయని, ఏపీలో అక్రమాలు,అన్యాయాలు, దౌర్జన్యాలు పెరిగిపోయి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడిందని గగ్గోలు పెడుతూ, ప్రజలంతా తిరగబడి, ప్రభుత్వాన్ని కూల్చేయాలని పిలుపునిస్తున్నారన్నారు. అందుకే పెత్తందారులకు నాయకత్వం వహించే టిడిపి, జనసేన పార్టీలను ఓడించి, పేదలు,బడుగుల ఆశాదీపంగా వెలుగొందుతున్న వైయస్సార్సీపీ పార్టీని తిరిగి గెలిపించి, పేదల పెన్నిధి, బడుగుల ఆశాజ్యోతి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించుకోవాల్సిన అవసరతను ప్రజలకు వివరించాలన్నారు.

ప్రజలందరి సమాన హక్కుల కోసం,సమాన అవకాశాల కోసం రూపొందించబడ్డ 2019 నాటి ఎన్నికల ప్రణాళికను, 99 శాతం అమలుపరిచి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి,పథకాలు అమలుపరచడం ద్వారా, ప్రజలందరి మన్ననలు పొందామని, ధైర్యంగా ఈ బస్సు యాత్రలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా జరిగిన మంచిని తెలియజేసి, తిరిగి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకుని, మళ్ళీ జగనన్ననే సీఎం గా చేసుకోవలసిన చారిత్రక అవసరతను వివరించేందుకు, బహుజన నాయకులు, కార్యకర్తలు అంతా సమాయత్తం కావాలని నారాయణమూర్తి పిలుపునిచ్చారు.

–అంకంరెడ్డి నారాయణమూర్తి

## కాలిఫోర్నియా బే ఏరియా "సాన్ రామోన్" నగరంలో WETA ఘనంగా " బతుకమ్మ" సంబరాలు!










**సాన్ రామోన్, కాలిఫోర్నియా:**
కాలిఫోర్నియా లోని బే ఏరియా లోని " సాన్ రామోన్" నగరంలో "బతుకమ్మ" సంబరాలు ఘనంగా నిర్వహిచారు! WETA ఈ ఏడాది మరింత ఉత్సాహంతో బతుకమ్మ వేడుకలకు శ్రీకారం చుట్టింది. పూలను అమ్మవారిగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం మనకిక్కడ కనిపిస్తుంది. ఈ పండుగ రోజుల్లో దాదాపు వేయి మంది మహిళలు అందంగా తీర్చిదిద్దిన తమ బతుకమ్మలతో కుటుంబసభ్యులను వెంటబెట్టుకుని వచ్చి మహిళలందరూ బృందవలయాలుగా ఏర్పడి పాటలు పాడుతూ బతుకమ్మను కొలుస్తూ పులకించిపోయారు. తెలంగాణ నేల నుంచి పూల పండుగే తరలివచ్చిందన్న చందంగా వేడుక సాగింది.

మా టీవీ "రేలా-రే-రేలా" 5 దరువు టైటిల్ విన్నర్ "శాలిని" మూడు గంటల పాటు బతుకమ్మ పాటలతో హుషారు నింపి హోరెత్తించారు.

ఏటా 1000 మందితో "బతుకమ్మ" పండుగను నిర్వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఆకర్షించిన "WETA " ఈ దఫా మరింత వైభవంగా ఆర్గనైజ్ చేసినందుకు ప్రెసిడెంట్ శైలజ కల్లూరి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ , Advisory చైర్ ఝాన్సీ రెడ్డి కో-చైర్ Dr అభితేజ కొండా మా టీవీ "రేలా-రే-రేలా" 5 దరువు టైటిల్ విన్నర్ "శాలిని" కి ధన్యవాదాలు తెలియ చేసి, ఈ వేడుకను విజయవంతం చేసినందుకు తెలుగు వారందరికీ ధన్యవాదాలు తెలియ చేసారు.

ఈ కార్యక్రమములో "WETA" టీమ్ ఫౌండర్ ప్రెసిడెంట్ ,Advisory చైర్ ఝాన్సీ రెడ్డి , కో-చైర్ Dr అభితేజ కొండా, ప్రెసిడెంట్ శైలజ కల్లూరి , పూజ లక్కడి, ట్రేజరర్, సుగుణ రెడ్డి, BOD మీడియా చైర్ , విశ్వా వేమిరెడ్డి BOD అనురాధ అలిశెట్టి - BOD మెంబెర్స్ /స్పాన్సర్ చైర్ , హైమ అనుమాండ్ల , BOD, హాస్పిటాలిటీ చైర్ , రత్నమాల వంక - BOD,కమ్యూనిటీ ఔట్రీచ్ , రేఖ రెడ్డి - శాక్రమెంటో రీజినల్ వైస్ -ప్రెసిడెంట్, చందన రెడ్డి - బే ఏరియా రీజినల్ వైస్ -ప్రెసిడెంట్, గ్రేస్ గొల్లపల్లి -సెంట్రల్ వాలీ -రేగిపోనా వైస్ -ప్రెసిడెంట్, సునీత గంప -సోషల్ మీడియా చైర్, శ్రీ సుధా శరణు - హాస్పిటాలిటీ చైర్ కూడా పాల్గొన్నారు.

**- రాజధాని వార్తలు బే ఏరియా ప్రతినిధి సౌజన్యంతో...**

## చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు

మ్యూనిచ్ : జర్మనీలో వరుసగా ఏడవ వారం చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. మ్యూనిచ్ నగరంలోని ప్రతిష్టాత్మక



కార్ల్స్ సెంటర్ లో ఎన్ఆర్ఐ లు చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన నిర్వహించారు. ఎన్ఆర్ఐల ప్రదర్శనను స్థానికులు ఆసక్తిగా గమనించారు. వారికి ఆంధ్రప్రదేశ్ లో నెలకొన్న అప్రజాస్వామిక పరిస్థితులను ఎన్ఆర్ఐలు వివరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవప్మెంట్ సంస్థ ద్వారా ట్రైనింగ్ పొంది ఉద్యోగం సంపాదించిన రవికిరణ్ అనే యువకుడు చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుం.

## "మేమంతా బాబుతో సైకో అంతం ఓటుతో"

మంగళగిరి:
తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు, యువ నాయకులు కలిసి "మేమంతా బాబుతో సైకో అంతం ఓటుతో" అనే వీడియో సాంగ్ ను శనివారం విడుదల చేశారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పాటలో.. టీడీపీ అధినేత చంద్రబాబు పై ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలు, పైశాచిక చర్యలను కళ్లకు కట్టినట్లు చూపించారు.

ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఈ పాటకు.. విభిన్న వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 'మేమంతా బాబుతో.. సైకో అంతం ఓటుతో' అంటూ రాగం కలుపుతున్నారు.

Place Advt.'s to reach NRI friends & Local communities on
www.rajadhanivartalu.com
call us at 9440662699

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై 40వ రోజూ కొనసాగిన నిరసనలు

ఎమ్మిగనూరు: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 40వ రోజూ కొనసాగాయి. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని,






త్వరగా బయటకు రావాలని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇంఛార్జ్ బి కే పార్థసారథి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ జయ నాగేశ్వర్ రెడ్డిలు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నెల్లూరు 46వ డివిజన్‌లో మాజీ మంత్రి నారాయణ దంపతులు శ్రీమహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరువూరు రూరల్ మండలం మల్లెల గ్రామ పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు కోసం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.

మల్లెల గ్రామం నుంచి పుట్రేల మారెమ్మ గుడి వరకు పాదయాత్ర నిర్వహించటం జరిగింది. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణంలోని వడ్డిపాలెంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మి గణపతి హోమం, దుర్గాసూక్త, శ్రీ సూక్త ఆయుష్ హోమాలు నిర్వహించడం జరిగింది.

కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో నవగ్రహ హోమం నిర్వహించారు. తిరువూరు పట్టణంలో ఉన్న ఎసీఏ, పాత కొండూరులో ఉన్న ఈసీఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మంగళగిరి మండలం, బేతపూడి గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నియోజకవర్గ టీడీపీ క్రిస్టియన్ సెల్ నాయకులు సంఘ పెద్దలతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చంద్రబాబు క్షేమం కోరుతూ జగ్గంపేటలో టిడిపి నేత మల్లవరం గ్రామ సర్పంచ్ యిదుదుల లక్ష్మి అర్జునరావు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద సుమారు 700 మందికి అన్నదానం నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో టీడీపీ నాయకులు పూజలు నిర్వహించారు.

తుని మండలం, వెలమ కొత్తూరు పంచాయతీ NH-16 హైవే రోడ్డున అనుకుని ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బాబా రాందేవ్ జి మందిరంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి మండలం, చిన్నకాకాని, హైలాండ్ సమీపంలో ఉన్న జూపిటర్ అపార్ట్మెంట్ వాసులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు.

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan